http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 19 అక్టోబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# బంద్ ప్రశాంతం

## బీసీ రిజర్వేషన్ల పోరు.. తెలంగాణలో నిలిచిన బస్సులు

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం







హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ - మిగతా3లో

## సింగరేణి ఉద్యోగులందరికీ
# దీపావళి బోనస్



- ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల
- తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోంది

హైదరాబాద్

దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి. అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల. దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు.దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా - మిగతా3లో



## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

- సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగింది
- జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టాం
- దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

## రేవంత్ రెడ్డి
# అసహనం



### అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
### ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళైనా కొందరు అధికారుల తీరులో మార్పు రాలేదు
### సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు
- ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలి
- కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు
- కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి
- ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి

హైదరాబాద్

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అధికారుల్ని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు సీఎం రేవంత్. ' ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి - మిగతా3లో



## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే
# బీసీలకు న్యాయం

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి అని మంత్రి ఆరోపణ

హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి - మిగతా3లో

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'

- "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది
- 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం
- కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు : కేంద్ర మంత్రి అమిత్ షా



## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



- భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారింది
- కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడింది
- మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన



హైదరాబాద్

మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన వచ్చింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలుగా - మిగతా3లో

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు



ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు


గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు

## అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి



అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ ఝం/లిపదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

# చిమ్మ చీకటిలో ఢిల్లీ..!



చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే. దాంతో మరొకసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.

ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు. ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన ఆనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడాలని చెబుతున్నారు.

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్‌ఎస్‌ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు.. వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# బంద్ ప్రశాంతం

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు. రాజధాని హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ సహా రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రధాన డిపోలన్నీ బస్సులు లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. జిల్లాలు, అంతర్రాష్ట్ర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని ఆరోపించారు. నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. మొత్తం మీద బంద్ విజయవంతం కావడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించింది.



**బంద్ ప్రశాంతం : మంత్రి పొన్నం**

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభ లో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది.అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది.నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు. బంద్ ప్రశాంతంగా జరుగుతుంది.రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది. ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది. కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# బాత్ రూమ్ లైట్‌లో కెమెరా.. అడ్డంగా చిక్కిన ఓనర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడీసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశొ?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

**ఖమ్మం :** దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపో యినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలలకు కూడా లెక్చరర్ల అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు. అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరఫున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతు న్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు. జరిగిన పొరపాటున సరిచేసి మాకు వెంటనే జీతాలు అందేలా చూడాలి.

## రేవంత్ రెడ్డి అసహనం

-మొదటిపేజీ తరువాయి

రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో మార్పు లేదు.ఇప్పటికైనా అలసత్వం వీడండి.

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు. ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.

కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలి. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సీఎస్ సమీక్షించాలి. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలి. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వండి. ఇకపై సీఎస్ తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలి. నేనే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తా' అని సీఎం తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి బోనస్

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు శనివారంకార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులని తెలిపారు.

## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే బీసీలకు న్యాయం

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంపిన రిజర్వేషన్ల బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్రం చొరవ తీసుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. బీసీ ఐక్య వేదిక పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణంలో జరిగిన బంద్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. "రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మా ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా కులగణన చేపట్టారు. ఆ నివేదిక ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి గవర్నర్‌కు పంపాము. అయితే ఈ ఫైల్ రాష్ట్రపతి వద్ద నిలిచిపోయింది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని జూపల్లి వివరించారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలు వెనుకబడిపోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, బీసీ ఐక్య జేఏసీ చేపట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు శివలింగం, అల్లాజీ, బాలకృష్ణయ్య, కేశవులు, వెంకటేశ్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈ నెల 23న మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ డ్రా నిర్వహించనున్నారు. గౌడ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ఎక్సైజ్ శాఖ రిజర్వేషన్లు కల్పించింది. యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చి కూడా మద్యం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుల ద్వారా మూడు వేల కోట్ల పైగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఏపీకి చెందిన మహిళ 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు స్వీకరించారు.

# మాటల మంటలు


**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్‌మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్‌తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి.రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండ ల కేంద్రాల్లో రసమయి బాలకిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

# సంపాదకీయం

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఈసి

బీహార్‌లో భారత ఎన్నికల సంఘం(ఈ.సి.ఐ) ప్రారంభించిన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్)ను సందర్భాన్ని బట్టి చూస్తే విపత్కర ప్రభావాలు చూపబోతుందని చెప్పడం దిగ్భ్రాంతి కలిగించవచ్చు.అయితే ఇప్పుడు ఆ ప్రభావాలేమిటో బహిర్గతమవుతున్న పరిస్థితి. జూన్25న ఈ ప్రక్రియను ప్రారంభించి కొద్దిరోజుల్లోనే దాని అసలు లక్ష్యం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను మించి ఇంకా చాలా వుండబోతోందని స్పష్టమైంది. ఆ కసరత్తులో మూడు ప్రత్యేక లక్షణాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మొదటిది ఈ ప్రక్రియలో అతను లేక ఆమె ఓటర్ల జాబితాలో తన పేరు వుంచాలంటే పౌరులు నిరూపణకు తమ ఆధారాలను తామే సమకూర్చుకునే బాధ్యత తీసుకోవాలి. గతంలోనైతే ఓటర్ల జాబితాల పున:పరిశీలన బాధ్యత ఇ.సి.ఐ నియమించిన ఎన్యూమరేటర్లు నిర్వహించేవారు. కానీ ప్రస్తుత సందర్భంలోనైతే ఇప్పుడున్న లేక కాబోతున్న ఓటర్లు ఒక ఫారం సమర్పించడమే గాక ఇ.సి.ఐ నిర్దేశించిన పదకొండు పత్రాల్లో ఏదో ఓకటి చూపిం చాల్సి వుంటుంది. అధికార పత్రాల అందుబాటు స్థాయి చాలా తక్కువలోనే వుండే నేపథ్యంలో ఈ ప్రక్రియ పున:పరిశీలనకు గాక తొలగింపునకూ, తీసివేతకూ ఉద్దేశించబడిందని తేలిపోయింది. రాజ్యాంగం, తర్వాత వరుసగా అనేక సుప్రీంకోర్టు తీర్పులు గుర్తించిన సార్వత్రిక ఓటు హక్కు అనే సూత్రానికి తిలోదకాలు ఇస్తున్నట్టు అర్థమైంది. రండవ ప్రశ్న ఈ.సి.ఐ ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు బలవంతాన లాక్కుంటున్నదా? రాజ్యాంగం 326వ అధికరణం ప్రకారం ఓటరు హక్కుకు సంబంధించి పౌరసత్వంపై యథాలాపంగా చేసిన ప్రస్తావన ఆధారంగా ఈ వాదన తీసుకురాబడింది. పౌరసత్వం వుండాలనే ముందస్తు షరతుకు మినహాయింపు లేదు గానీ దాన్ని నిర్ధారించే బాధ్యత మాత్రం ఈ.సి.ఐది కాదు. ఈ విషయంలో హోం మంత్రిత్వ శాఖకు బాధ్యత అప్పగించబడింది. ఏమైనా 'సర్' తతంగం ఈ అవసరాన్ని తేలిగ్గా ఏకపక్షంగా తోసిపారేసింది. ఇక చివరగా కాలవ్యవధి. పెద్ద సంఖ్యలో వలస కార్మికులు జీవనోపాధి కోసం రాష్ట్రం వదలివెళ్లే బీహార్ వంటి రాష్ట్రంలో ఇచ్చిన ఈ కాలవ్యవధి చాలా స్వల్పం. అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితుల వంటివి వుండగా వర్షా కాలంలో ఈ కసరత్తుకు అతి స్వల్ప వ్యవధి మాత్రమే లభించింది. బూత్‌స్థాయి అధి కారులు (బి.ఎల్.ఓ)లకు శిక్షణ లేని పరిస్థి తులలో ఇంత నిశితమైన ప్రక్రియ పూర్తి కావడం నిజంగానే అసంభవం. కనుకనే ఈ విషయంలో వచ్చిన తుది ఫలితం ఏమాత్రం ఆశ్చర్యం కలిగిం చేదిగా లేదు. 81 లక్షల మందికి పైగా ఓటర్లు తుది జాబితాలో పేరు పొందలేకపోయారు. 1.38 కోట్ల మంది ఓటర్ల చిరు నామాలు అనుమానాస్పదంగా వున్నాయన్నారు. తొమ్మిది లక్షల మందికి పైగా మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు కోల్పోయారు. 14 లక్షల మందికి పైగా ఓటర్లకు ఒకటికి మించిన ఎపిక్ కార్డులున్నట్టు తేలింది. 100 మందికి పైగా ఓటర్లు వున్న ఆవాసాలు 2258 వున్నాయి. కనుక ఇది పారదర్శకంగా జరిగిందనడానికి ఎలాంటి ఆధారం లేదు. ఫిర్యాదులు లేని స్వచ్ఛమైన జాబితా ఎంతమాత్రం కాదు ఇది, తుది ఓటర్ల జాబితాలు తీవ్ర సందేహాలకు నిలయంగా మారాయి. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి మేలు చేసేందుకే ఈ తతంగం ఉద్దేశించబడిందని మొదటి నుంచి స్పష్టమవుతూనే వుంది. ఎందు కంటే గతంలో ఈ ఎన్నికలు హోరాహోరీ పోటా పోటీగా జరిగాయి. ఈసిఐ తలపెట్టిన 'సర్'ను బలపర్చేందుకు రంగంలోకి దిగింది బీజేపీ మాత్రమే. సహజం గానే ప్రతిపక్షాలు, ఆందోళన చెందిన పౌరులు గట్టిగా ఎదిరించేందుకు ముందు కొచ్చారు. దీన్ని చక్క దిద్దేందుకు రాజ్యాంగం ఇచ్చిన ప్రతి వేదికనూ వాడుకోవడానికి ప్రయత్నించారు. రాజకీయ పార్టీలూ పౌర సంఘాలు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్లు ఇప్పటికీ సుప్రీంకోర్టు విచారణ లోనే వున్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఈ.సి.ఐ ఆధార్ కార్డు అనే 12వ పత్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పరిమిత మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినప్పటికీ విస్తారమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఓటర్ల సంఖ్య భారీ ఎత్తున తగ్గిపోయింది. ఈ.సి.ఐ ప్రయత్నమంతా మోసపూరితంగా వుందనేది ఇప్పుడు కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. 2025 బీహార్ ఎన్నికలలో 'సర్' ప్రక్రియ చేపట్టడం అంటే.. 2003లో జరిగిందే మరోసారి జరుగుతున్నది తప్ప ఎంతమాత్రం అసాధారణం కాదని, ఈ.సి.ఐ ముందు నుంచీ వాదిస్తూ వచ్చింది. అయితే అప్పటి మార్గదర్శకాలను వెల్లడించాలని కోరగా ఎన్నికల సంఘం అందించలేదు. ఇందుకు సంబంధించి నాటి అధికార పత్రాలు అందుబాటులో లేవన్నది అపరిపక్వతను బయట పెట్టుకోవడమే గాక వ్యవస్థా గతమైన అసమర్థతను కూడా వెల్లడించుకుంది. అయితే వారు పచ్చి అబద్ధాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు తేటతెల్లమైపోయింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎ.డి.ఆర్) సుప్రీం కోర్టుకు నాటి ఈ పత్రాలను సమర్పించడాన్ని బట్టి ఇది అబద్ధమని తేలింది. 2003 ఆదే శాలు వేల పేజీలున్నాయి. ఈ కసరత్తు చేపట్టే తరుణంలో మూడు కోణాలలోనూ ఈ.సి.ఐ ఎలాంటి మోసానికి పాల్పడిందో ఇప్పుడు సంపూర్ణంగా తెలిసిపోయింది. ఇంకా ఏమైనా గజిబిజి అంటూ వుండి వుంటే నరేంద్ర మోడీ దళపతి అయిన హోంమంత్రి అమిత్ షా దాన్నీ లేకుండా చేశారు. పౌరులు కాని వారిని గుర్తించి తొలగించి పంపించేయ డానికే 'సర్' ద్వారా ప్రయత్నం జరిగిం దని ఆయన చెప్పేశారు. ఈ వాదనను సమర్థిం చుకోవడం కోసం ఆయన దేశ ముస్లిం జనాభాలో సాపేక్షంగా వచ్చిన స్వల్ప పెరుగుదలను నొక్కి చెప్పారు. ఈ పెరుగుదలకు కారణం సంతానోత్పత్తి రేటు పెరగడం గాక పెద్ద ఎత్తున జరిగిన చొరబాట్లేనని ఆయన మరీమరీ చెప్పారు. దేశంలో ముస్లిం జనాభా 24.6 శాతం చొప్పున పెరిగితే హిందూ జనాభా 4.5 శాతం చొప్పున తగ్గిపోతూ వస్తోందని ఆయన లెక్కలు చెప్పారు. ఈ వాదన ఆధారం గానే ఆయన పార్టీ ప్రభుత్వం చొర బాటుదార్లను గుర్తిస్తానంటున్నది. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడానికి చేయవలసింది మొత్తం చేస్తుంది. ఉత్తరోత్తరా వారిని స్వదేశాలకు పంపించేస్తుంది అన్నారు. 'సర్' నేపథ్యమేమిటో ఆయన స్పష్టంగానే ఏకరువు పెట్టారు. అయితే పహల్గాంలో ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైనట్టే ఆయన మంత్రివర్గం చొరబాటుదారులను స్పష్టంగా ఎత్తిచూపడంలోనూ ఘోరంగా విఫలమైంది. ఆ విధంగా విఫలమైన కారణంగా ఆయన ఇప్పుడు ఇసిఐ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చాలని ప్రయత్నిస్తున్నారు. భారీ సంఖ్యలో న్యాయమైన భారతీయ ఓటర్ల పేర్లు తొలగించబడినా సరే 'సర్'ను ఎవరూ ఏ మాత్రం వ్యతిరేకించరాదని ఆయన చాలా మొండిగా కరుగ్గా చెబుతున్నారు. భారత దేశంలో జనాభా తీరుతెన్నుల గురించి 'ప్యూ' అధ్యయన కేంద్రం వెలువరించిన నివేదిక మతాల వారీ జనాభా వివరాలను పొందుపర్చింది. భారత దేశంలో మొత్తంగా జననాల రేటు తగ్గడమే కాదు. 2015లో ఈ తగ్గుదల దాదాపు అభివృద్ధి చెందిన సంపన్న దేశాలతో సమానంగా వుంది. ఇక భారతీయ ముస్లింలలోనూ జననాల రేటు ఒక మహిళకు 4.4 వుంటే ఇప్పుడు 2.6కు తగ్గి పోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ఆధారంగా చెబుతున్న లెక్కలివి. మరి చొరబాటుదారులు భారత దేశాన్ని హస్తగతం చేసేసుకుంటున్నారన్న కల్పిత కథ కాస్త యినా నిజం కాదని అమిత్‌షాకు చెప్పే వారెవరు? ఆయన ఉద్దేశం కేవలం అనిశ్చితిని, అభద్రతనూ పరస్పర ద్వేషాన్ని సృష్టించడం మాత్రమే. తద్వారా ఎన్నికల తరుణంలో మతపరమైన విభజన సృష్టించాలి. అయితే చాలా ప్రముఖంగా చెప్పుకో వలసిందేమింటే చొరబాటు దారులను గుర్తించడం కోసం జరిపిన 'సర్' ప్రక్రియ చివరకు తేల్చింది సున్నా. గుచ్చిగుచ్చి అడిగిన తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తాము గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించిన విదేశీ జాతీయుల వివరాలేంటో చెప్పలేకపోయారు. కనుక పారదర్శకంగా, ప్రజాస్వామిక ప్రక్రి యగా జరగాల్సిన 'సర్' రాజ్యాంగ పాలనా వ్యవస్థల ను ధ్వంసం చేసే తప్పుడు తంతుగా దిగజార్చబడిందని ఇప్పుడు సూర్యోదయ కాంతి అంత స్పష్టంగా రుజువైపోయింది.

# టపాసుల పట్ల అవగాహన ఏదీ?



టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్దిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాకల్టీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసిబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు. శానిటైజర్ లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్ లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా చదివి పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండు గడ్డి, పూరి గుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చ కూడదు. టపాకాయలను కాల్చి వాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకర పువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పిం చాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్ల పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించ డానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావర ణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు. వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం. పర్యావరణ పరిరక్షణ దీపావళిని జరుపుకుందాం.

# పాలస్తీనా నెల్సన్ మండేలా బర్ఘూటీ



గత రెండేళ్లుగా ఇజ్రాయెల్ వరుస దాడులతో రక్తసిక్తమౌతున్న పాలస్తీనాలో ఇక మిగిలేది మరుభూమే అనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ ప్రపంచానికి కొంత ఊరట నిచ్చింది. ఇదేమి ద్వైపాక్షిక ఒప్పందం కాదు, పాలస్తీనా పెడ రెక్కలు విరిచి పట్టుకొని ఒప్పుకోక తప్పదని వేలిముద్రలు తీసుకున్నదే. ట్రంప్ శాంతి సూత్రాల్లో ఉన్నదంతా ఇజ్రాయెల్ పక్షపాతమే. ఈ మాత్రానికే పాలస్తీనాలోని అరబ్బులు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తున్నారంటే వారు అనుభవించిన దుర్భర పీడనను ఊహించవచ్చు.ఇరువైపులా బందీల, ఖైదీల అప్పగింతలో భాగంగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా పౌరుల్లో సుమారు 2 వేల మంది ఖైదీలు ఇళ్లకు చేరుకుంటున్నారు. వారిలో మార్వాన్ బర్ఘూటీ ఉంటారని పాలస్తీనీయులు ఆశగా ఎదురు చూశారు. అయితే వారి ఆశ అడియాసే అయింది. తమ వారి విడుదల కోరుతూ హమాస్ ఇచ్చిన రాజకీయ, యుద్ధ ఖైదీల జాబితాలో బర్ఘూటీ పేరు మొద టిది. అయితే ఆయన్ని జైలు నుంచి బయటకు పంపడానికి నెతన్యాహూ ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఆయన మా కోర్టులో అయిదు మరణశిక్షలు పడిన నేరస్తుడు, వదిలే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ చెప్పింది. పాలస్తీనా పౌరులు మాత్రం ఆయన్ని తమ దేశపు నెల్సన్ మండేలా అని చెప్పుకుంటారు. పాలస్తీనా ప్రజలు మార్వాన్ బర్ఘూటీని కాబోయే దేశాధ్యక్షుడిగా గుర్తిస్తున్నారు. 1996లో జరిగిన ఎన్నికల్లో పాలస్తీనా నేషనల్ అథారిటీ నుండి రమల్లా జిల్లాకు లెజిస్లేచర్ కౌన్సిల్‌గా ఆయన ఎన్నుకోబడ్డారు. యుద్ధాల కారణంగా అక్కడ ఎన్నికలు వరుసగా వాయిదా పడుతున్నాయి. పాలస్తీనా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహ్మద్ అబ్బాస్ వయోధికుడు. ఆయన వారసుడు ఎవరు అని వివిధ సంస్థలు జరిపిన ఒపీనియన్ పోల్స్‌లో బర్ఘూటీ పేరు అగ్రస్థానంలో ఉంటోంది. అలాంటి వ్యక్తిని 2002లో ఇజ్రాయెల్ అరెస్టు చేసి జైల్లో వేసింది. అయిదుగురు ఇజ్రాయిలీలు చనిపోయిన దాడికి బర్ఘూటీ బాధ్యుడని ఆయనపై 26 నేరారోపణలు చేసింది. ఆ నేరాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వాదించినా ఇజ్రాయెల్ కోర్టు వినకుండా 2004లో ఆయనకు అయిదు జీవిత ఖైదీలతో పాటు 40 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆయనపై సరియైన విచారణ జరగలేదని, సాక్ష్యాలు కూడా సరిపోవని అంతర్జా తీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థ అయిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ తమ నివేదికలో తెలిపింది. ఇజ్రాయెల్ కోర్టులు దానిని పట్టించుకోలేదు. ఆనాటి నుండి బర్ఘూటీ జైల్లో ఉంటూ కఠిన కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

తమ దేశ సమస్యల పరిష్కారానికి బర్ఘూటీ పాత్ర అవసరమని హమాస్ కూడా భావిస్తుంది. ఆయన రూపొందించిన రెండు రాజ్యాల మధ్య రాజకీయ ఒప్పంద పత్రాన్ని హమాస్ మద్దతు పలికింది. అందుకే ఆయన విడుదల కావాలని ప్రతిసారి ప్రయత్నిస్తోంది. 2011లో ఇజ్రాయెల్ సైనిక అధికారి గిలాద్ షాలిత్ విడుదల సందర్భంగా బర్ఘూటీని అప్పగించమని హమాస్ కోరింది. అప్పుడు కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. బర్ఘూటీ బయటికి వస్తే పాలస్తీనాలో ప్రజల ఐక్యత పెరిగి తమ ఆధిక్యత కోల్పోతామని ఇజ్రాయెల్ భయపడుతోంది. ఆయనను విడుదల చేసి పాలస్తీనాకు పంపకుండా ప్రవాసానికి వెళ్లేలా అనుమతి ఇచ్చినా చాలని వివిధ సంస్థలు కోరుతున్నాయి. హమాస్ కూడా అందుకు సిద్ధమే. ఆయన స్వదేశంలో కాకుండా ఏదో దేశంలో శరణార్థిగా జీవితం గడిపేందుకు కూడా ఇజ్రాయెల్ ఒప్పుకోవడం లేదు. ఆయన ఎక్కడున్నా ప్రజలను ప్రభావితం చేయగలడని అది నమ్ముతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆయన్ని జైలులోనే చంపేయాలని మానసికంగా, శారీరకంగా ఎన్నో హింసలకు గురిచేస్తున్నారు. తీవ్రంగా కొట్టి నగ్నంగా ఇతర ఖైదీల ముందు ఈడ్చుకుపోతున్న దృశ్యాలు చూసిన వారు ఉన్నారు. మొలలు దించిన కుర్చీపై గంటల తరబడి కూర్చోబెట్టారు. గవర్నర్ ముందు మోకాళ్లపై కూర్చోనందుకు భుజంపై ఒత్తిడి చేయడంతో ఎముక పక్కకు జరిగింది. చీకటి గదిలో ఉంచి భారీ శబ్దాల చప్పుడును వినిపిస్తున్నారు. 2017లో జైల్లో సౌకర్యాల పెంపు కోసం, ఖైదీల బాగోగుల కోసం 40 రోజుల పాటు నిరాహార దీక్షలు నిర్వహించారు. అక్టోబర్ 2023 నుండి కుటుంబ సభ్యులు ఆయన్ని కలిసేందుకు అనుమతిని ఇవ్వడం లేదు. 1960లో పుట్టిన మార్వాన్ బర్ఘూటీ 15వ ఏటనే పాలస్తీనా జాతి విముక్తి ఉద్యమంలో చేరారు. 18 ఏళ్ల వయసులోనే అరెస్టు అయి జైలు పాలయ్యారు. ఆ రోజుల్లో ఇంటరాగేషన్‌లో మర్మాంగాలపై దెబ్బలకు స్పృహ కోల్పోయే వాడినని రాసుకున్నారు. విద్యార్థిగా 1983లో యూనివర్సిటీలో చేరారు. అరెస్ట్, జైలు, ప్రవాస జీవితం వల్ల 1994లో డిగ్రీ పూర్తయింది. 1998లో పీజీ చదివారు. జైల్లో ఉంటూ ఆయన '1000 డేస్ ఇన్ సాలిటరీ జైల్' అనే పుస్తకం రాశారు. 2017 నుండి ఆయన ఐదేళ్ల జైలు జీవి తంపై 2022లో 'టుమారోస్ ఫ్రీడమ్' అనే డాక్యుమెంటరీ వచ్చింది. అదే సంవత్సరం బర్ఘూటీ పేరు నోబెల్ శాంతి బహుమతికి సూచించబడింది. జాతి యావత్తు తలుచుకుం టున్న మనిషిని జైల్లోనే తుదముట్టించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కోరుకుంటున్నాడు. పాలస్తీనా శిథిల గోడలపై బేడీలతో ఉన్న మార్వాన్ బర్ఘూటీ చిత్రంతో పాటు ఆయన విడుదలను కోరుతూ జనం రాసిన నినాదాలు ఇంకా ఉన్నట్లే వారి గుండెల్లోనూ అదే కాంక్ష చెక్కు చెదర లేదు. ప్రజల శాంతిదూతను జైల్లో ఉంచి ట్రంప్, నెతన్యాహూ తెచ్చిన ఒప్పందాలు కొంగ జపాన్ని తలపిస్తున్నాయి.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఖనిలోని బ్యాంకులనుబంద్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు,అఖిలపక్షలా తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా గోదావరిఖని లోని బ్యాంక్ లను బంద్ చేయడం జరిగింది. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దత్తు ను తెలియచేసారు.ఈ సందర్భంగా లిఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్ లుమాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారి చేసిన జీవో నెంబర్ 9ని సుప్రీంకోర్టు,హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టడమే అని. ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి మోడీని బిజెపి ఎంపీలు నిలదీసి ఒప్పించాలి లేదంటే భేషరతుగా ఎంపీలందరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఆరంభం మాత్రమే తప్ప ముగింపు కాదని ప్రభుత్వం కనువిప్పు కలిగించే విధంగా ఈరోజు బందు పిలుపు సక్సెస్ కావడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగువచ్చి రిజర్వేషన్లు అమలు చేయాలని లేదంటే



మోడీకి తగిన గుణపాఠం తప్పదని అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్ లు హెచ్చరించారు. బందులో పాల్గొన్న బ్యాంకు మేనేజర్లకు,సిబ్బందికి మరియు వ్యాపారస్తులకు అన్ని వర్గాల వారికి అభినందనలు తెలియజేశారు.

# ప్రశాంతంగా రామగుండం నియోజకవర్గంలో బంద్ విజయవంతం

"**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపునివ్వడం జరిగింది.ఈ బంద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో,రామగుండంనియోజకవర్గంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలోశనివారం ఉదయం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారంభించారుఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసరప్రాంతాల్లోవర్తకవ్యాపారులను, పౌరులను స్వయంగా కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు బీసీల 42 శాతం రిజర్వేషన్ పై పలువురికి అవగాహన కల్పిస్తూ బంద్ కు సహకరించాలని కోరారు .ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..."బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నారు.బీజేపీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉందని.బీసీ వర్గాలు సామాజిక, ఆర్థికంగా ముందుకు సాగాలంటే రిజర్వేషన్ హక్కు అత్యవసరం అనితెలిపారు.ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి"తెలియజేశారు.ఈ బంద్ విజయవంతం కావడానికి రామగుండం ప్రజలు చూపిన సహకారం పట్ల కందుల సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కుల భాస్కర్ రెడ్డి,మాజీ



జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల నరహరి,మండల అధ్యక్షులు ఊరగొండఅపర్ణ,గుండబోయిన భూమన్న,బోడకుంట సుభాష్ ,మాజీ కార్పొరేట్ పిడుగు కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్,బండారి శ్యామ్,మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు,పులి విష్ణు వర్ధన్ రెడ్డి,అందే రాజ్ కుమార్,మెరుగు శ్రీనివాస్,గొల్లూరు పురుషోత్తం మిడివెల్లి అంజి, బూడిదహర్ష జక్కుల పద్మ బుంగ మహేష్ బియ్యాల మహేందర్,శిలారపు కళ్యాణ్ గుంపుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం..!

- సాధించేవరకు పోరాటం ఆగదు
- ఇది ఆరంభం మాత్రమే..
- ముందు ముందు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- కమాన్ పూర్ మండలంలో బందు విజయవంతం
- స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** జనాభాలో నీవెంతో.. మా వాటా అంత ఉండాలనే సంకల్పంతో. హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఆచరణలో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని.. బీసీ రిజర్వేషన్ల సాధన మా ఆశయం అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో... బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ.. శనివారం కమాన్ పూర్ మండలంలో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి మండల పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో.. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ అడ్డరోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నా- రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జై బీసీ.. జై జై బీసీ.. జనాభాలో మేమెంతో.. మా వాటా అంతే.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదంటూ పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అలాగే మండల కేంద్రం కమాన్ పూర్ తో పాటు మండలంలోని జూలపల్లి, గుండారం, సిద్ధిపల్లెలతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినారు.

# పలు డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖు స్థాపన చేశారు.జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 197 . 5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని,తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టామని,చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధి కి మంజూరు చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారాపనులుజరగవల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని, ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు. మరియు వివిధ డివిజన్లో అభివృద్ధి పనులకుట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మరియు అదనపు కలెక్టర్( స్థానికసంస్థలు )రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ... చేపట్టిన అభివృద్ధి పనులను ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు వేగంగా నాణ్యత తో పూర్తి చేయడం జరుగుతుందని. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర ఇ ఇ లు రామన్ శివానంద్ తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ధాతు శ్రీనివాస్ ముస్తాఫా బాల రాజ్ కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బందులో పాల్గొన్న కాంగ్రెస్ భూపాలపల్లి రామగుండం ఎమ్మెల్యేలు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శనివారం రోజున రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గోదావరిఖని చౌరస్తా వద్ద నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినప్పటికీ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీలపై మొండివైఖరి ప్రదర్శించడం విచారకరమని పేర్కొన్నారు.ఈ అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ బంద్ను కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు.ఈ బంద్ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సెల్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం

**రిజర్వేషన్ ఫలాలు వచ్చేంత వరకు ఈ పోరాటం ఆగదు.**



**అగ్నిధారన్యూస్ శంకరపట్నం** బీసీ ఐక్యవేదిక జేఏసీ నేత అభిలాష్ గౌడ్ బొంగోని బీసీ ఐక్యవేదిక పిలుపు మేరకు శంకరపట్నం మండల కేంద్రంలో అని ప్రజాసంఘాలు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపి వ్యాపార వర్తకుల స్వచ్ఛంద మద్దతుతో బీసీ బంద్ పరిపూర్ణంగా శాంతియుతంగా ముగిసింది ఈ సందర్భంగా బీసీ మద్దతుకు మద్దతు తెలిపిన అన్ని కార్మిక కర్షక సంఘాలకు బీసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 పర్సెంట్ బీసీ రిజర్వేషన్ 9 వ షెడ్యూల్ లో చేర్చేంత వరకు గవర్నర్ ఆమోదం తెలిపేంత వరకు ఈ ప్రజా పోరాటం ఆగదని మరో తెలంగాణ ఉద్యమ తరహాలో దేశ వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఐక్యవేదిక నేతలు హెచ్చరించారు, మద్దతివని పార్టీలను ప్రజాస్వామిక పద్ధతిలో భూస్థాపితం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ నేత హరికృష్ణ అడ్వకేట్, సామాజిక కార్యకర్త సనత్, జయసూర్య,సదానందం,పార్టీల మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్,అనిల్ ఏనుగుల,మాజీ జడ్పీటీసీ లింగంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,దేవునూరి భాస్కర్ అన్ని పార్టీల బీసీ కార్యకర్తలు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంతడుపుల సతీష్ పర్శరాములు సహకరించిన పోలీస్ సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

## బంద్ కి మద్దతుగా కాంగ్రెస్ బైక్ ర్యాలీ



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుకు మద్దతుగా కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## తెలంగాణ బంధు ఎవరికోసం?

**రాజకీయ రంగుల కలయికలో అర్థం కాని నిరసన**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ రాష్ట్రం మరోసారి బంధ్ రాజకీయాలకు వేదిక అయింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై పిలుపుని చ్చిన బంధ్, ఒక విధంగా చూస్తే రాష్ట్ర రాజకీయ పటంలో కొత్త చిత్రాన్ని వేశింది. గులాబీ జెండాలు, కాషాయం జెండాలు, ఎర్ర జెండాలు, చేతి జెండాలు అన్నీ ఒకే వేదికపై కన్పించాయి. ఇది దేశ రాజకీయ చరిత్రలో అరుదైన దృశ్యం. కానీ ఈ రంగుల కలయిక వెనుక ఉన్న ఉద్దేశం మాత్రం ప్రజలకు అంతుచిక్కడం లేదు. బంద్ అంటే సాధారణంగా ఒక స్పష్టమైన సమస్యపై సమిష్టి నిరసన. కానీ ఈసారి నిరసన ఎవరిపై అన్న ప్రశ్నే ప్రధానమైంది. ఇది న్యాయవ్యవస్థపై నిరసనా? లేక రాజకీయ ప్రతిస్పందనా? లేకపోతే కేవలం ప్రత్యర్థి పార్టీలను విమర్శించే వేదికనా? ప్రజలకీ గందరగోళమే. న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని నిరసన ప్రదర్శించడం ప్రజాస్వామ్యంలో ప్రమాదకరం. న్యాయాధికారుల తీర్పులు నచ్చకపోతే సమీక్ష, అప్పీల్, లేదా పునఃపరిశీలన వంటి చట్టబద్ధ మార్గాలు ఉన్నాయి. కానీ వీధి నిరసనల రూపం లో ఆగ్రహాన్ని ప్రదర్శించడం న్యాయపరమైన నమ్మకాన్ని దెబ్బతీయొచ్చు.ఇక రాజకీయంగా చూస్తే, ఈ బంధ్ ద్వారా పార్టీలు తమ తమ ఉనికిని ప్రదర్శించుకోవడమే ఎక్కువగా కన్పించింది. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా అన్ని జెండాలు ఒక్కటయ్యాయి. కానీ ఆ ఏకత్వం ప్రజా ప్రయోజనాల కోసమా, లేక రాజకీయ లెక్కల కోసమా అన్న ప్రశ్నకు స్పష్టత లేదు.రోజువారీ జీవనాధారంగా పని చేసే చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, రైతులు, కూలీలు వీరే బంద్ బారినపడినవారు. వారికి ఈ నిరసనతో ఎలాంటి లాభం లేదు. బంద్ ముగిసిన తర్వాత రాజకీయ పార్టీలు తమ విజయోత్సవాలు చేసుకుంటాయి. కానీ ప్రజల సమస్యలు మాత్రం మళ్లీ పక్కనపడతాయి. ప్రజల పేరుతో జరిగే ప్రతి బంద్ చివరికి ప్రజలకే ఉపయోగపడాలి. లేకపోతే అది బంధ్ కాదు, ప్రజలపై 'బంధనం'. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే బంద్‌లకంటే ప్రజాస్వామ్యాన్ని బలపరిచే బాధ్యతే రాజకీయాల అసలు విలువ కావాలి.

గంగవరం రామకృష్ణారెడ్డి
(సీనియర్ జర్నలిస్ట్)

## రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

– స్వచంధగా అన్ని వ్యాపార సముదాయాలు బంద్ చేపట్టారు



**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్:18** బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని చెప్పి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు రామగుండం నియోజకవర్గం లో బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మునుకుల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండె బోయిన భూమయ్య, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, అంతర్ గ్రామ్ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బండారి శ్యామ్,అందే రాజ్ కుమార్, బుంగ మహేష్, మెరుగు శ్రీనివాస్, జక్కుల పద్మ ప్రవీణ్, బియ్యాల మహేందర్, శివరామకృష్ణ, మామిడి వీరేశం మాడ ప్రభాకర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, హర్ష, అభి, బాలు, కుమారు, దండు పవన్ తదితరులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం



**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్:18** తెలంగాణ రాష్ట్రం లో బీసీ ల రాజ్యాధికార సాధన కోసం శనివారం రోజున బీసీ జేఏసీ తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమానికి తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది బీసీ జేఏసీ నాయకులు పొలవేని నరేష్ ( రామగుండం మండల్ అధ్యక్షులు ) గరువందుల శ్రీకాంత్ గౌడ్ రామగుండంఉప అధ్యక్షులు ఈ కార్యక్రమం లో నాయకులు ఎనగంధుల మల్లేష్ నందగిరి సురేష్ నారెడ్ల కుమార్ బంగారి శ్రీనివాస్ యువకులుబీ కూసం చరణ్ రెహాన్ సనీత్, తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం ఆగదు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లో భాగంగా మండల బిసి నాయకులు ఊరిలో ర్యాలీ గా అన్ని వ్యాపార సంస్థలను బందు చేయించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం ఆగదు అని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, బి సి నాయకులు గండికోట రాజు శేఖర్ నరసింహ మండల బి సి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రసన్న కి మెరుగైన వైద్యం అందించాలి

**మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు సోమవారం సాయంత్రం తమ స్వగ్రామం మాదాయపల్లి వెళ్లేటప్పుడు ప్రైవేట్ పాఠశాల బస్సు అతివేగంతో రావడంతో బులోరో వాహనంలో వెళ్తున్న విద్యార్థినిలు, మది గట్ల ప్రసన్న, గుల్ల గౌతమి ఇద్దరు రోడ్డు ప్రమాదంలో గాయపడగా ప్రసన్న గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ వెల్జాల్ మరియు మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ హాస్పిటల్ లో ప్రసన్నను పరామర్శించి హాస్పిటల్ ఖర్చుల కోసం 5000 రూపాయలు సహాయం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం.ఎ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టీ .కృష్ణయ్య గౌడ్, మాదాయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీనివాస్ గౌడ్, మది గట్ల యాదయ్య ,చిల్కం ఆంజనేయులు భాస్కర్, ముదిగొండ అశోక్, తది తరులు పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ఆమోదించాలి

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బిల్లు ఆమోదం పొందడం లేదు.

బి.సి రిజర్వేషన్ బిల్లు పై ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బి.సి లకు అన్యాయం చేస్తున్న బిజేపి.

తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన సిపిఐ శ్రేణులు.

బిల్లు ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి 42 శాతం అమలు చేయాలి.

కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు.



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ లో అన్ని పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కు పంపి నెలలు గడిచినా ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం బి.సి బిల్లు ను ఆమోదించకుండ కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం బి.సి లకు అన్యాయం చేస్తుందని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ఆరోపించారు. శనివారం బి.సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ లో బి.సి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సిపిఐ నగర సమితి శ్రేణులు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుంచి లక్ష్మి నగర్ వరకు వివిధ దుకాణాలను బందు పెట్టించి ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బి.సి ల పై వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం కనకరాజు సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బి.సి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగాల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అన్ని పార్టీల మద్దతు తో బి.సి బిల్లు ను ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కు పంపి నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం బి సి బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించకుండ బి.సి వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూ జనాభా లో సగ భాగానికి పైగా ఉన్న బి.సి లకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి కి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బి.సి బిల్లును అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయకుండా రాజకీయం చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బి.సి లను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బి.సి రిజర్వేషన్ ల బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే దాకా బి.సి లతో కలిసి సిపిఐ పోరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, ప్రీతం ఆసాల రమ, తిరుమల, ఆసాల నవీన్, జగన్, గంగారపు చెంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, ఎం.డి. రాజ్ మహ్మద్, గుంపుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# బీసీలను ఓటు బ్యాంకుల వాడుకుంటున్న కాంగ్రెస్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఎంతైనా ఉందన్నారు. బీసీలను రాజకీయపరంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవడం కోసమే అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామంటూ హామీ ఇచ్చి.. అమలు చేస్తున్నట్లు కపటనాటకలాడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికలవేళ 420 హామీలను ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న దాటవేత ధోరణితో కాలం గడుపుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని.. తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలు దాసరి సాయికుమార్, సిద్ది పల్లె మాజీ ఉపసర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, పల్లె నారాయణ యాదవ్, పెండ్లి నారాయణ, సుధాకర్, కొయ్యడ రవి, బోయిని బాలకృష్ణ, ఎలబోయిన రామ్మూర్తి, నడిగట్టు సంపత్, పొట్ల సతీష్, కమ్మ గోని భాస్కర్, మానుక ఓదెలు, మిట్ట సందీప్, బిజెపి నాయకులు బర్ల సదయ్య, కొమ్ము శ్రీనివాస్, మోరే ప్రశాంత్, పెద్దపల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి వన్నె తెచ్చిన కళాకారులకు సాహితీ కళావేదిక సన్మానం

**కళలకు పుట్టినిల్లు వనపర్తి– అధ్యక్షులు శంకర్ గౌడ్**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లాకు కళ, సాహితీ, సాంస్కృతిక రంగాల్లో వన్నె తెచ్చిన ప్రతిభావంతులైన కళాకారులు ఎంతోమంది ఉన్నారని, వనపర్తి ప్రాంతము కళ లకు పుట్టినిల్లు అని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలో సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల రూపొందించిన "కావ్య మాలిని" లఘు చిత్ర కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ, "వనపర్తి కళాకారులకు కొలువులేకపోయినా ప్రతిభ మాత్రం అపారంగా ఉంది. సినిమా, సాహిత్యం, చిత్రలేఖనం వంటి అన్ని రంగాల్లో వనపర్తి ప్రతిభ ఇప్పుడు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందుతోంది" అని పేర్కొన్నారు. వివిధ సామాజిక అంశాలతో లఘు చిత్రాలు రూపొందిస్తూ సోషల్ మీడియాలో విశేష గుర్తింపును తెచ్చుకుంటున్న వనపర్తి యువతను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. "కావ్య మాలిని" లఘు చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకోవడం వనపర్తి కళాకారుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. కళాకారులను గుర్తించి ప్రజలకు పరిచయం చేస్తూ వేదికగా నిలుస్తున్న సాహితీ కళావేదిక విశాల హృదయానికి పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లఘు చిత్ర నటీనటులు చెన్న పద్మ, శంకరయ్య, కళ్యాణి, విజయ్, దర్శకుడు శ్రీమద్ బాలు, నిర్మాత లక్ష్మణ్ నాయుడు, సంజు తదితరులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్రశేఖర్, గంగవరం రామకృష్ణారెడ్డి, చెన్న సత్యనారాయణ, ఎం.ఎ. సత్తార్, దేశి రాములు యాదవ్, డా. కంటే నిరంజనయ్య, బండారు శ్రీనివాస్, ఉప్పరి తిరుమలేశ్, రుకునందం అనంతప్ప,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ద్వంద్వ వైఖరి విడ్డూరం ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** కేంద్రంలో బీజేపీ పార్టీ ఒక విధంగా, రాష్ట్రంలో మరో విధంగా వ్యవహరించడం తగదని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు మద్దతు తెలుపుతుండగా, కేంద్ర బీజేపీ అదే రిజర్వేషన్‌ను అడ్డుకోవడం డబుల్ ఇంజిన్ ప్రభుత్వపు ద్వంద్వ వైఖరికి నిదర్శనమని తెలిపారు. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందని, వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ముఖ్య రహదారుల మీదుగా కొనసాగి రాజీవ్ చౌరస్తాలో ముగిసింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న నిర్ణయం రాహుల్ గాంధీ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత చర్య అని చెప్పారు. బీసీ సర్వే ఆధారంగా 56 శాతం జనాభా ఉన్న బీసీలకు న్యాయం చేయడానికి బిల్లును ఆమోదించి గవర్నర్, రాష్ట్రపతికి పంపినా వారు ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. బీసీగా ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోడీ, బీసీ రిజర్వేషన్లపై మౌనం వహించడం విచిత్రమని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ప్రజల్లో బీజేపీకి ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# ఆర్ జీ 1. రైల్వేసైడింగ్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాటా వెంటనే చెల్లించాలి

**– ఏ వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు**



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ అక్టోబర్ :18** రామగుండం 1. డివిజన్ పరిధిలో రైల్వే మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాలలో వాటా నేటికీ అందని దుస్థితి నెలకొంది.కార్మికులకు లాభాల వాటా 5500/–రూపాయలు వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆర్ జీ 1. డిజిఎం పర్సనల్ మేనేజర్ శ్రీ రవీందర్ రెడ్డి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు)ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్నమాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాల వాటా సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు రూ 5500/– ఇచ్చారని ఆర్ జీ 1 డివిజన్ పరిధిలోని రైల్వే సైడింగ్ లో మెయింటెనెన్స్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం ఈనాటికీ లాభాల వాటా రూ .5500/– ఇవ్వని దుస్థితి ఏర్పడిందని ఆర్ జీ 1. డివిజన్ పరిధిలోని రైల్వే సైడింగ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ తో వెంటనే రూ .5500/– ఇప్పించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ సింగరేణి పోలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు)రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐ రాజేశం, ఆర్ జీ 1.డివిజన్ నాయకులు నేరెళ్ల రాజేందర్ ఎస్ కృష్ణ జే కిష్టయ్య, గడ్డి రాజు, భూదారపు సురేష్, వెంకటేష్, మహేష్, భరత్. తదితరులు పాల్గొన్నారు

# బీసీ బంద్ కు మద్దతు తెలిపిన ఎస్ టి పి పి ఎంప్లాయిస్

**– ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్లు పూర్తి మద్దతు తెలిపారు.**




**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్:18** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీల బంద్ కు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ బిసి%ఢ% ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ పూర్తి మద్దతు తెలపడం జరిగిందనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కెవి శ్రీనివాసరావు తెలియజేశారు. అలాగే ఎస్సీ మరియు ఎస్టీ అసోసియేషన్ సభ్యులు కూడా బీసీల బంద్ కు పూర్తి సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఎస్టిపిపి జిఎం. ఎం నరసింహారావు తమ డిమాండ్లను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించడం జరిగింది. దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందడం లేదని దానివల్ల బీసీలు అన్ని రకాలుగా నష్టపోయారని తెలియజేశారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల నిరంతర కృషి అనేక ఉద్యమాల ఫలితంగా ప్రస్తుత గవర్నమెంటు బీసీలకు ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నా కూడా రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా నేటి బంద్ మన బీసీ వర్గాల ఆత్మగౌరవంతో పాటు, దామాషా పద్ధతిన చట్టసభల్లో రాజ్యాంగ పదవులు సాధించడం భవిష్యత్తులో బీసీల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలాలని కోరడం జరిగింది. అలాగే ఈ బీసీల బంద్ కి ఎస్టిపిపి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్లు కూడా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం(పిసిఎస్) చీఫ్(ఓ ఎం) మదన్మోహన్ ఎస్టిపిపి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్ సింగరేణి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. పంతులా ఎస్టిపిపి ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ శ్వేంకటయ్య డీజీఎం(వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్ డిజీఎం(ఆపరేషన్స్) సంతోష్ కుమార్ బీసీ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మీ ఆరోగ్యం మా బాధ్యత

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్**

**ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలలో బాగంగా ఐదవ 5 హెల్త్ క్యాంప్ కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో నేడు ఆదివారం ఉదయం 08:00గం.ల నుండి మధ్యాహ్నం 12:00గం.ల వరకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కావున ఈ సదావకాశాన్ని చల్లంపల్లి,వంపుగూడెం మరియు సాలార్పూర్ తండాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించు కోగలరని ఎకిత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన కోరారు.

# బిసిలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీ ప్రజల హక్కు



**కాంగ్రెస్, బిజెపి లు బీసీ రిజర్వేషన్ ద్రోహులు**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ బందులో భాగంగా బీసీ నాయకుడు డేగ శేకర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి పార్టీ ల నైజం అని అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బహిరంగ సభలో 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరెషన్ పేరుతో బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచింది. ఈ హామీలను 9వ నెంబర్ జీవో కింద అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి ఈ జీవో అమలు కాదని తెలిసి కూడా ప్రజలను గందరగోళానికి గురి చేసి బీసీల ఓట్లు దండుకోవడం కోసమే ఇదంతా డ్రామాలు అడుతున్నారు అని బీసీ నాయకుడు డేగ శేఖర్ యాదవ్ అన్నారు. అదే విధంగా బిజెపి పార్టీ గతంలో బి పి మండల్ యాదవ్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 1990 సంవత్సరంలో ప్రభుత్వం మీద వత్తిడి తేవడంతో ఈ బీసీ ఉద్యమాన్ని అనగ తొక్కడం కోసం లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర చేపట్టి బీసీ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం గతంలో చేస్తే ఇప్పుడున్న బిజెపి నాయకులు ఒక వైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణలో అమలు చేస్తే ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ ఉద్యమం ఉదృతం అవుతుందని మిగతా రాష్ట్రాలు కూడా అడుగుతాయని ఇక్కడే అణగదొక్కుతే మిగతావారు కూడా ఎవరు అడగరు అనే ధోరణిలో బిజెపి పార్టీ ఉంది అని అన్నారు. ఈ రెండు పార్టీలు కూడా బీసీ ద్రోహులు అనడానికి ఇది ఒక నిదర్శనం కొప్పు నూరు గ్రామంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బందులో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను బందు చేయించడం జరిగింది. ఈ బందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, విజయ్ కుమార్, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అస్నోదిన్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామం కాలే లక్ష్మమ్మ భర్త జంగయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య సిద్ధగోని రమేష్ గౌడ్, కొప్పుల రవికుమార్ గౌడ్, సిద్ధగోని పరమేష్, కాలే తిరుపతి, కాలే రామస్వామి, కాలే నారయ్య, జంగయ్య, వెంకటయ్య, శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఊర్కొండ మండలంలోని బావాజీ తండా కు చెందిన కెతావత్ ముత్యాలు అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్, నరేష్ నాయక్, శ్రీను నాయక్, రవినాయక్ లక్ష్మణ్ నాయక్, హర్య నాయక్, ముడావత్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పోరాటం ఆగదు




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. శనివారం పెద్దపల్లిలో జరిగిన బంద్ లో ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్, గుర్రాల వీరేశం, జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్, జిల్లా సలహాదారుడు మంద భాస్కర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, కాపులపల్లి, గోపయ్యపల్లి గ్రామ అధ్యక్షులు పెండెం అంజి, నేరెళ్ల లక్ష్మణ్, తాడవేన రవి, బుర్రగడ్డ అనిల్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బందు పర్యవేక్షించారు. బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.

## కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్లో హార్ట్ ఎటాక్ సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**108 అంబులెన్స్ సిబ్బంది ఇ ఏం టి నరేందర్ అవగాహన సదస్సు ను నిర్వహించారు**



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయములో చిన్నంబావి మండల 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి నరేందర్ స్కూలు విద్యార్థుల, టీచర్ల సమక్షంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎంటి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మరియు టీచర్లు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అత్యవసర సమయంలో సిపిర్ చెయ్యటం వల్ల ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చు అని, సిపిర్ ఎలా చెయ్యాలి, దాని ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హాజరైనటువంటి 108 అంబులెన్స్ సిబ్బంది ఈఏంటి నరేందర్, పైలట్ రవి ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం

**ముఖ్యఅతిథిగా చిన్నంబావి మండల బిజెపి నాయకులు**

**నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి**

**చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ**

**చిన్నంబావి మండలం ప్రజాసాక్షి**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కార్యకర్త పురంధర్ గౌడ్ ఆహ్వాన మేరకు వారి నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన చిన్నంబావి మండల బిజెపి పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి పార్టీ నాయకులు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, బిజెపి సీనియర్ నాయకులు తగరం హిట్లర్ నరసింహా, తగరం బాలకిష్టయ్య, తగరం ఉగ్ర నరసింహా, తగరం మద్దిలేటి, తోళ్ల నాగేంద్రం, బిజెపి యువ నాయకులు సాయి ప్రణీత్ గౌడ్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, బిజెపి పార్టీ కార్యకర్తలు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్ఐ కి వినతి

### చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
### చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** భారత అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, నాయకులు డిమాండ్ చేస్తూ చిన్నంబావి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ ఆర్ గవాయ్ పై జరిగిన దాడికి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, రాములుకు వినతి పత్రం అందజేడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, కాన్షిరాం మాదిగ ఎస్ శ్రీనివాసులు మాదిగ, చారకొండ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ గారి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, కాన్షిరాం మాదిగ ఎస్ శ్రీనివాసులు మాదిగ, చారకొండ బాబు మాదిగ, కే శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్లకు రెండు సంవత్సరాల కాల పరిమితికి తేదీ 26.09.2025 నుండి 18.10.2025 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. నేటితో టెండర్ల దరఖాస్తులకు గడవు ముగియనుండడంతో రాష్ట్రవ్యాప్తంగా చివరి రోజు కావడంతో ముందుగా అనుకున్నట్లుగానే దరఖాస్తుదారుల తాకిడి పెరిగింది. ఎక్సైజ్ కార్యాలయాల వద్ద స్పష్టంగా కనిపిస్తుంది. సాయంత్రం ఐదు గంటలకు గడువు ముగిసినప్పటికీ, దరఖాస్తుదారులకు భారీగా తరలి రావడంతో, ఐదు గంటల లోపు దరఖాస్తుల స్వీకరణ ప్రాంగణంలో ఉన్న వారందరి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాలో నాలుగు ఎక్సైజ్ స్టేషన్ లు పెద్దపల్లి, సుల్తానాబాద్, రామగుండం, మంథని, పరిధిలో 74 మద్యం షాపులకు రెండు సంవత్సరాల గాను టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే.. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో కొనసాగుతుంది. మొన్నటి వరకు మందకొండిగా కొనసాగిన దరఖాస్తుల ప్రక్రియ శుక్రవారం,శనివారం దరఖాస్తుదారుల తాకిడి పెరిగింది. శుక్రవారం నాటికి మొత్తం దరఖాస్తులు 566 వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణకు శనివారం చివరి రోజు కావడం చేత దరఖాస్తుల వివరాలు ఎక్సైజ్ శాఖ అధికారులు గంట గంటకు ప్రెస్ కి విడుదల చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అధికారికంగా తెలిపిన లెక్కల ప్రకారం.సాయంత్రం 8 గంటల వరకు అన్ని కేటగిరీలలో 1186 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ దరఖాస్తుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో కౌంటర్లు పెట్టి దరఖాస్తుల స్వీకరణ ఇప్పటికీ కొనసాగుతుంది. అర్ధరాత్రి వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది, పోలీస్ శాఖ. దరఖాస్తుదారులకు సహకరించారు.

# తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం

### మంత్రి జూపల్లి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బీసీ ఐక్య వేదిక రాష్ట్ర పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు ప్రకటించారు. బీసీలు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో తరతరాలుగా వెనుకబడిపోతున్నారని, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శవంతంగా కుల గణన చేపట్టినట్లు మంత్రి తెలిపారు. కుల గణన నివేదిక ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జీవో ద్వారా గవర్నర్కు పంపగా, బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉందని, కేంద్ర ప్రభుత్వం అనుకుంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కుతాయి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా న్యాయపరంగా బీసీ రిజర్వేషన్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిందన్న విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలన్నారు. బీసీలపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ బీసీ ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, బీసీ సబ్ ప్లాన్ తాలూకా కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్, ఆనంద్ కుమార్, బీసీ ఐక్య వేదిక సంఘం నాయకులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి.. ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు.. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీవీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి.ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది

### టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**జగిత్యాల :** బీసీ జేఏసీ నేటి బంద్ రిజర్వేషన్ల సాధన కు పునాది అని టీ బీసీ జే ఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూఅన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్నివర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీని తాకిందన్నారు. .తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నారు. బీసీ జేఏ సీ నాయకులు,అన్ని రాజకీయ పార్టీ ల వారు, ఎం. ఆర్. పి. ఎస్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసీ జేఏసి నాయకులు మానాల కిషన్, బ్రహ్మాండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్, చెదలు సత్యనారాయణ, చింత గంగాదర్,జీకూరి శ్రీహరి,నరేష్, బండారి విజయ్, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగ రావు,పెండెం చిన్న గంగాదర్, గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డీపిఆర్ఓగా జడ్పి డిప్యూటీ సిఈవో బాధ్యతలు స్వీకరించిన నరేష్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు కొంకటి మహేంద్రనాథ్,అనంతుల కాంతారవు, చింత రోజా, బోరగాల్ల లావణ్య,వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్,రాగం రమేష్, నక్క సతీష్,రాజలింగం, దూడ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.

## కొమురెల్లి మండల కేంద్రంలో పిహెచ్సిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సిద్దిపేట :** జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమ అగ్రవాల్ శనివారం అకస్మాత్తుగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

## ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్

**హైదరాబాద్ :** బిసి లకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు వెనుకబడిన వర్గాలు సిద్ధంగా ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం బిసి బంద్ లో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము బంద్ లో పాల్గొంటున్నామని, ఇచ్చిన హామీ అమలు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ, చట్టబద్దత కల్పించాల్సిన బి జె పి పార్టీ ల నాయకులు సిగ్గు లేకుండా రోడ్ల పైకి వచ్చారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ లో బిల్లుకు తాము సంపూర్ణ మద్దతు తెలిపామని, దానిని గవర్నర్ కు పంపారని, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా నే ఆర్డినెన్స్, ఆ తర్వాత ఉా లను తీసుకొచ్చిందని విమర్శించారు. బిసి లను మోసం చేయడానికి అనేక డ్రామాలు ఆడుతున్నారని, మా ఆత్మ గౌరవం కోసం మేము పోరాడుతున్నామని స్పష్టం చేశారు. తమ ఉద్యమం రానున్న రోజుల్లో మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు. 22 నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాలో మీ అగ్రనాయకత్వం ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టి 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత లభిస్తుందని తెలియదా? అని ప్రశ్నించారు.

## సికింద్రాబాద్ బంద్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖచ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ :** తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బిసి బంద్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాప్ వద్ద మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై గవర్నర్ సంతకం చేయకపోవడం మూలంగానే బీసీల రిజర్వేషన్ అంశం మరుగున పడిందని అన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకుని ఉంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు 42% బీసీ రిజర్వేషన్లతో జరిగేవని అన్నారు. భాజపా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడి ఆమోదం పొందకుండా చేసింది భాజపా అని దుయ్యబట్టారు. కోర్టులలో కేసులు వేసి బీసీ లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో దుకాణాలను కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బంద్ చేయించారు. బీసీ బంద్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమం

**సికింద్రాబాద్ :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకోని ప్రత్యేక అవగహన కార్యక్రమం ను ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు.ట్రాఫిక్ నియమ నిబందనలు,వాటిని పాటించకపోతే విదించె చాలన్ల తో పాటు,ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించే పరికరాల పై ప్రత్యేక అవగహన కార్యక్రమంను సికింద్రాబాద్ బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్టూట్ లో నిర్వహించారు..వందలాది మందిగా విద్యార్థిని విద్యార్థులు ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొనగా..ట్రాఫిక్ సిబ్బంది వారు వినియోగించే వాహనలు,ట్రాఫిక్ లెజర్ కెమెరాలు ,బాడి కెమెరాలతో పాటు చాలన్ జనరేట్ అయ్యే విధానం నుతెలియజేప్పారు.

## వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

**సికింద్రాబాద్ :** దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిద రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు, గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.